

# నిశ్శబ్దం నీడల్లో

(కవిత్వం)

- ముకుంద రామారావు



కవిత్వం

# నిశ్శబ్దం నీడల్లో

ముకుంద రామారావు

నిశిత ప్రచురణలు
హైదరాబాద్

**Nissabdam Needallo**
Collection of Poems by
MUKUNDA RAMARAO

First Edition : January, 2010

Cover : Sri Ganesh

Book designed at : Balaji Graphics

Printing : Charita Impressions, Hyderabad

For Copies :
Nishita Publications
1-7-23/1, Street No. 8, Near ISI
Habsiguda
Hyderabad - 500 007.
Phone : 040-27178673
Mobile : 9908347273
email : mukundaramarao@hotmail.com

Copies available at :
Navodaya Book House
Prajasakti Book House
Vishalandra Publishing House
Telugu Book House
Disa Pustaka Kendram

Price : Rs. 60/-, $5

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో ముద్రితం

## అంకితం

ప్రపంచం ఇలా ఉంటేనా అనుకున్న
అనేక సందర్భాల్ని సన్నిహితం చేసి
సరికొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్న
నా చిన్నారి స్నేహితులు

మనుమరాండ్రు...
నేహాకృతి
సుప్రియ
నిషిత

మనుమలు...
శివేన్
నిశ్చయ్ లకు

ఆప్యాయంతో
ఆనందంతో

## నిశ్శబ్దం నీడల్లో

కవులు బహుశా
మనిషికి ప్రకృతికి
పుట్టుకకి మరణానికి
బాల్యానికి వార్ధక్యానికి
మనిషికి మనిషికి
మనిషికి తనకి
మనిషికి అతీతానికి
మనిషికి సమయానికి
మనస్సుకి హృదయానికి మధ్య
సంబంధ బాంధవ్యాల లోతుల్ని ఎప్పటికప్పుడు శోధిస్తూనే ఉంటారేమో.

అందుకే బహుశా అనాదిగా అసంఖ్యాకంగా కవిత్వం వస్తూనే ఉంది. రాసేవారు ఆగిపోయినా, ప్రపంచవ్యాప్తంగా కవిత్వం కొనసాగుతూనే ఉంది.

కొనసాగింపుకి ఆరంభం అంతమూ ఉంటుంది. అది జీవితం, ఆనందం, బాధ ఏదైనా కావచ్చు. మూగ భాషలా ఈ స్పృహ కవిత్వ మంతా పరుచుకునుంటుంది.

కవి ఎక్కడి వాడు, ఎప్పటి వాడు, ఎంతటి వాడు – ఈ ప్రశ్నల్ని నేను పట్టించుకోను. రాసిన అనుభవాలు, అనుభూతులు, స్పందనల యాతాయాతాల్ని, వారు విశ్వజనీనం చేసే తీరు, దృశ్యమానం చేసే నేర్పు, నన్ను అబ్బుర పరుస్తుంది. వారి శక్తి సామర్థ్యాల్ని, ఆయా కవిసమయాల్ని నమస్కరించకుండా, ఆ కవిత్వాన్ని పదిమందితో పంచుకోకుండా ఉండలేను. మనస్సు, హృదయం, ఆత్మల సమ్మిశ్రితం బహుశా కవిత్వం.

తీరాన్ని తాకుతున్న అలలు
ఇసుకమేటమీద సుడిగాలి
గాలి ఆడిస్తున్న మేఘాలు
అల్లల్లాడుతున్న ఆకుల నృత్యాలు
అనేక రంగుల అందమైన పూలు
ఎత్తులు కొలుచుకుంటున్న పర్వతాలు
ఆకాశంలో పక్షుల గుంపులు/పొగమంచు దృశ్యాలు –
లెక్క లేనన్ని ప్రకృతి చిత్రాలు, అందరికీ నిశ్శబ్దంగా ఏవేవో చెబుతూనే ఉంటాయి.

కవిత్వ తలుపులు తెరిచి. నేను చూసే విశాల విశ్వాన్ని, అనంతాకాశాన్ని, అద్భుతమైన ప్రకృతిని, అర్థం కాని ప్రపంచాన్ని, అందరితో పంచుకోవాలన్న తపన నా చేత రాయిస్తూనే ఉంది. నాలోని అసంతృప్తికి కారణాల్ని నా లోపలి ప్రపంచంలో వెదుకుతూనే ఉన్నాను. నన్ను తెలిపే పదాలేవో నిశ్శబ్దంలోనే కలిసిపోతున్నా యేమో.

# కృతజ్ఞతలు

ఈ సంకలనంలో కవితల్ని ఏర్చి కూర్చడంలో సహకరించిన కవిమిత్రులు – ఒమ్మి రమేశ్ బాబు, పెద్ది రామారావులకు అనేక ధన్యవాదాలు.

ఈ సంపుటిలోని కవితల్ని తమ తమ పత్రికల్లో, సంకలనాల్లో ప్రచురించి ప్రోత్సహించిన సంపాదకులకు పత్రికాధిపతులందరికీ కృతజ్ఞతాభివందనాలు

నా కవిత్వాన్ని అభిమానించి ఉత్సాహపరిచే పెద్దలు శ్రీ దాశరథి రంగాచార్య గారు, దీవి సుబ్బారావు గారు, శివరెడ్డి గారు, గుడిపాటి గారు, అంపశయ్య నవీన్ గారు, శ్రీమతి శివరాజు సుబ్బలక్ష్మి గార్లకు హార్దికాభినందనలు. మిత్రులు దర్భశయనం గారు, అశోక్ కుమార్, భూషణ్, రవిశంకర్, నామాడి, నాసరరెడ్డి, రామతీర్థ, రామా చంద్రమౌళి గార్లకు, ఇంకా అనేకానేక మిత్రులకు నా వందనాలు.

కోరకుండానే నాకు తెలియని నేనెవరో కవితా సంపుటిలోని కవితల్ని హిందీలోకి అనువదించిన శ్రీమతి శాంతసుందరి గారికి, మరాఠీలోకి అనువాదం చేసిన శ్రీమతి మనోజ గారికి, ఆంగ్లంలోకి అనువాదం చేసిన పురుషోత్తమరావు గారికి ధన్యవాదాలు.

నాకు తెలియని నేనెవరో కవితా సంపుటికి అద్భుతమైన సమీక్షలు రాసిన మాన్యులకు, అభిమానించిన అందరికీ అనేకానేక నమస్సులు.

నా వెనక ప్రాణ శక్తిలా నిలిచే నా శ్రీమతి సుభాషిణి, పిల్లలు లావణ్య–రామునాయుడు, చైతన్య–ఆనందకిషోర, కళ్యాణ్ చక్రవర్తి–రాధిక, సోదరులు భాస్కర్‌జగదీశ్ సోదరి రత్నమ్మను, అత్తగారు శ్రీమతి కృష్ణవేణి, బావమరుదులు ప్రసాద్ రాజశేకర్ శ్రీనివాస్‌లను మరచిపోలేను.

అడుగడుగునా ప్రోత్సహిస్తున్న ఎందరో మహానుభావులు. అందరికీ అనేకానేక ప్రణామాలు.

– ముకుంద రామారావు

## నిశ్శబ్దం నీడల్లోకి...

• ఆకుపచ్చ ఆలోచనలు...9 • తెరిపి...10 • తీరం చేరేవరకే...12 • ప్రాణం...14 • ఆఖరి మజిలీలో...16 • నేడు...17 • కూతురు...18 • నేను నువ్వు ఎన్నెన్ని...19 • మొదటి స్నానం చివరి స్నానానికీ మధ్య...20 • నీటి భాష...21 • ఆటలో...22 • నన్ను నేను తప్ప...23 • అనువాద శరీరం...24 • సూర్యుడ్ని...25 • నిద్రాట...26 • ముట్టుకుంటే...27 • వెబ్ స్నేహం...28 • మేలిముసుగు...30 • భూగోళ రక్తం...31 • పోలిక...33 • నాయకత్వం...34 • జ్ఞాపకాల గాలివాన...35 • వెళ్లాల్సినపుడు...36 • నిర్లిప్తంగా...37 • నదితో ఒక రోజు...38 • ఓదార్పు కష్టం...42 • నాలోని ఆకాశం...43 • ఐక్యం...44 • నీడల కావల...45 • మార్పు...46 • కొత్త ఆకలి...47 • లోలోపల...48 • దేహదీపం...49 • ఏకాంత సమూహం...50 • ఏడుపు...51 • కోల్పోతూనే...52 • ప్రయత్నమే...54 • వాత్సల్యం...55 • సంతృప్తి...56 • సున్నితం...58 • ప్రేమ లేకుండానా...60 • జీవనాట్యం...61 • కవిత్వమంటే...62 • ప్రశ్నలు...63 • దాటలేనపుడు...64 • దగ్గరయాక...66 • రాక...67 • జాలరి...68 • పదవీవిరమణ...69 • సమయంతోనా...71 • వెలుతురు మొలకలు...72

# ఆకుపచ్చ ఆలోచనలు

**చె**వుల్లో గుసగుసలాడుతున్నట్టు
పాదాలకింద గడ్డి

* * *

చీకట్లో
వాటి అందాల్ని పరిమళాన్ని
పట్టించుకోలేదని
పూలు ఏడ్చాయేమో రాత్రంతా

వేకువసరికల్లా తడిసిముద్దయి
తలలు వేలాడదీసాయి

* * *

అందమైన పూలు
గాలితో కూడి ఎన్ని హొయలో

చూడకపోతే
చిన్నబుచ్చుకుంటాయి
చూస్తే భయం
ఎవరి కంఠం తెగుతుందోనని

## తెరిపి

అసలే రైలు ఊయలూపుతుందేమో
పగలైనా
అందరూ హాయిగా నిద్రపోతున్నారు
నా ఎదురుగా తల్లితో బాటు
ఒడిలో పాప కూడా

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=168